క్లుప్తంగా

ఎంపీ కృషితో వర్సిటీ అభివృద్ధి



ఎంపీ గీతను అభినందిస్తున్న వీసీ ప్రసాదరాజు. చిత్రంలో శ్యామ్‌కుమార్, మాలోతు రమేష్

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకే స్టేడియం అభివృద్ధికి ఎంపీ వంగా గీత కృషి అభినందనీయమని జేఎన్‌టీయూకే వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు పేర్కొన్నారు. ఖేలో ఇండియాలో భాగంగా 400 మీటర్ల సింథటిక్ అథ్లెట్ ట్రాక్ మంజూరుకు కృషి చేసిన ఎంపీ గీతను వీసీ ప్రసాదరాజు ఆమె స్వగృహంలో మంగళవారం అభినందించారు. ట్రాక్ పరిశీలనకు డీఎస్‌వీ వినయ ప్రసాద్, హరీష్, ఖాజా షరీఫ్‌ల బృందం పరిశీలించింది. ఎంపీ గీతను అభినందించిన వారిలో స్పోర్ట్స్ కౌన్సెల్ కార్యదర్శి డాక్టర్ శ్యామ్‌కుమార్, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ మాలోతు రమేష్ ఉన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

కాకినాడ: పారిశుధ్య నిర్వహణలో అలసత్వంపై కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన 38వ డివిజన్ గొల్లపేట, 43వ డివిజన్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. కొన్ని చోట్ల తొలగించిన చెత్తను తరలించకపోవడాన్ని గమనించారు. మరి కొన్ని చోట్ల సిబ్బంది నిర్లక్ష్యాన్ని గుర్తించారు. దీనిపై ఆయన 43వ డివిజన్ శానిటరీ సెక్రటరీ గారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే 38వ డివిజన్ శానిటరీ సెక్రటరీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరుచుకోకపోతే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవివర్మ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఆకస్మికంగా కుండపోత

కాకినాడ రూరల్: కాకినాడ, పరిసర గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం ఉన్నట్టుండి కుండపోతగా వర్షం పడింది. సుమారు అరగంట పాటు ఏకధాటిగా పడిన వర్షంతో పల్లపు ప్రాంతాలు, రోడ్లు జలమయమయ్యాయి. ఎంపీడీఓ కార్యాలయం వీధిలో నీరు సిమెంట్ రోడ్డుపై నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు.

యువతి వైద్యానికి వితరణ

నాగమల్లితోట జంక్షన్: బ్రెయిన్‌లో నీరు చేరడంతో అనారోగ్యానికి గురైన యువతికి వైద్యం నిమిత్తం హరిష్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత టి.హరిష్ మంగళవారం రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు. మారేడుమిల్లికి చెందిన తేజస్వినికి మెదడులో నీరు చేరడంతో తీవ్ర అనారోగ్యానికి గురైందన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో సేఫ్ ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు రూ.3 లక్షలు ఖర్చుఅవుతుందని తెలుపగా, తనవంతు రూ.50 వేలు అందజేసినట్లు తెలిపారు.

స్పీకర్‌పై దాడి శోచనీయం

కాకినాడ సిటీ: సంప్రదాయాలకు నీళ్లు వదిలి టీడీపీ సభ్యులు చంద్రబాబు డైరెక్షన్‌లో అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంపై దాడికి పాల్పడిన సంఘటనను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాల బీసీ సెల్ రీజనల్ కో ఆర్డినేటర్ అల్లి రాజబాబుయాదవ్ ఖండించారు. టీడీపీ నాయకులకు బీసీలపై ఎటువంటి గౌరవ మర్యాదలు లేవన్నారు. స్వాతంత్ర్యం వచ్చి74 ఏళ్ల తర్వాత బీసీల పట్ల చిత్తశుద్ధి చూపిస్తూ వారిని మంత్రులుగా, మేయర్లు, జెడ్పీ చైర్మన్లుగా గౌరవం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు.

వనరుల సంరక్షణ అందరి బాధ్యత



అతిథులతో కలసి కాంపెండియంను ఆవిష్కరిస్తున్న జేసీ ఇలక్కియ

- జాయింట్ కలెక్టర్ ఇలక్కియ
- నాబార్డ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం

కాకినాడ సిటీ: మనిషి మనుగడకు ముఖ్యమైన జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జేసీ ఎస్ ఇలక్కియ అన్నారు. మార్చి 22న ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాబార్డ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ విధాన గౌతమి మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జలవనరుల సంరక్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీటిని సామాజిక బాధ్యతగా పాటించడం ద్వారా ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించవచ్చని పేర్కొన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డెల్టా పరిశోధన శాఖ డైరెక్టర్ సత్యాజీరావు వాతావరణ మార్పులతో గోదావరి డెల్టా భూగర్భ జలవనరుల్లో పెరుగుతున్న లవణీయత, ఇతర అంశాలను వివరించారు. నాబార్డు డీడీఎం డాక్టర్ వైఎస్ నాయుడు, వ్యవసాయ, అనుబంధ రంగాలపై వాతావరణ మార్పుల ప్రభావం, అదే విధంగా ఈ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నాబార్డు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జల వనరులు, వాతావరణ మార్పుల ప్రభావంపై రూపొందించిన కాంపెండియంను అతిథులతో కలసి జేసీ ఆవిష్కరించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ, భూగర్భ జల వనరులు, నీటిపారుదలశాఖ తదితర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచభూతాలను పరిరక్షిద్దాం..

బాలాజీచెరువు: పంచ భూతాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని ధరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు సీమకుర్తి సురేఖ పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మంగళవారం నీరే ప్రాణం అనే అంశంపై స్థానిక లోటస్ అకాడమిలో అవగాహన సదస్సు నిర్వహించారు. సురేఖ మాట్లాడుతూ భూమిపై ముడొంతుల నీరు ఉన్నా 2.7 శాతమే పరిశుభ్రమైన నీరు ఉందన్నారు. ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి 'నీరు–పారిశుధ్య సంక్షోభాన్ని పరిష్కరించడానికి మార్పు వేగవంతం చేయడం' అనే అంశంపై నినాదంగా నిర్ణయించారన్నారు. జేఎన్‌టీయూకే ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో 500కు పైగా నదులు కలుషితం చేస్తున్నామని, ఏటా 40 లక్షల మంది కలుషిత నీటి వల్ల చనిపోతున్నారన్నారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి క్లాత్ సంచులు పంపిణీ చేశారు. సమితి కోశాధికారి సీమకుర్తి మురళి, సభ్యులు కృష్ణకుమార్, కృష్ణ మనోహర్, జేఎన్‌టీయూకే విద్యార్థులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సమితి అధ్యక్షురాలు సురేఖ, సభ్యులు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు



పెద్దమార్కెట్‌లో నూకాలమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి

బోట్‌క్లబ్: కొత్త అమావాస్య సందర్భంగా మంగళవారం నూకాలమ్మ తల్లి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. టూటౌన్ నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి నగర ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఈఓ లక్ష్మణరావు, కొండా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, కాకినాడ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ బెండా విష్ణుమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర విద్యాసాగర్, వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ బోర వేంకటేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక పెద్ద మార్కెట్‌లోని నూకాలమ్మ తల్లిని ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ తారకేశ్వరరావు అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జాతర

కాకినాడ రూరల్: కొత్త అమావాస్య సందర్భంగా గ్రామ దేవతల జాతరలను ఘనంగా నిర్వహించారు. అమ్మవార్ల ఆలయాలు వద్ద సోమవారం రాత్రంతా జాతరల్లో పాల్గొన్న భక్తులు, మంగళవారం అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వాకలపూడిలో గంగమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా తాడిపెద్దులు, గరగలతో ఊరేగించి అమ్మవారి ఆలయానికి తాడిచెట్టును తీసుకువచ్చి ఊయల వేశారు. నేమాం, ఇంద్రపాలెం తదితర గ్రామాల్లో జాతరలు ఘనంగా జరిగాయి.

కరపలో నూకాలమ్మ జాతర

కరప: మండల గొడ్డటిపాలెంలో మంగళవారం రాత్రి మహాలక్ష్మి అమ్మవారి జాతర నిర్వహించారు. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. సర్పంచ్ వాసంశెట్టి శ్రీనుబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాయుడు జనార్దన్, వైఎస్సార్ సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు సింగినేని నాని ఏర్పాట్లను పర్యవేక్షించారు. గొర్రిపూడిలో బీసీవీధి వారు నూకాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అమ్మవారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు చీకాల సుబ్బారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చీకాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



గొడ్డటిపాలెంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కన్నబాబు

ఘనంగా గోగులమ్మ తీర్థం

మండలంలోని పెదకొత్తూరు, చినకొత్తూరు గ్రామదేవతల తీర్థం మంగళవారం ఘనంగా జరిగింది. ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో గరగ నృత్యాలు, గారడీ, తీన్‌మార్ వాయిద్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో సోమవారం రాత్రి గోగులమ్మను ఊరేగిస్తూ జాతర నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ చింతా నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ చింతా దుర్గాశ్రీ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

చిన్నారులకు పుష్టినిచ్చే గోరుముద్ద

- విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కురసాల
- వాకలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రారంభోత్సవం

కాకినాడ రూరల్: మేనమామలా బడి పిల్లలకు గొప్ప పౌష్టికాహారంగా రాగి జావ అందించే బృహత్తర కార్యక్రమానికి సీఎం జగన్ మంగళవారం శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. వాలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన రాగి జావ పంపిణీని ప్రారంభించి చిన్నారులకు అందించి ఆయన కూడా తాగారు. జెడ్పీటీసీలు నురుకుర్తి రామకృష్ణ, యాళ్ళ సుబ్బారావు, గోపుశెట్టి బాబ్జీ, డీఎల్‌డీఓ నారాయణ మూర్తి, ఎంఈఓ ఎల్.గణేష్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గంపల సత్యనారాయణ, కరీం బాషా, విజయ సారథి, గొల్లపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు. 2వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ వడ్డి మణికుమార్, ఒకటో డివిజన్‌లో వాసురెడ్డి సూరిబాబు రాగి జావ పంపిణీ చేశారు. అలాగే మండలంలోని ఇంద్రపాలెంలో ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్ తదితరులు, తిమ్మాపురంలో సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ తదితరులు, వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రాగి జావ పంపిణీ చేశారు.



వాకలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో రాగి జావ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

కరపలో..

కరప: గొర్రిపూడి జెడ్పీ ఉన్నతపాఠశాలలో హెచ్ఎం బీవీవీ శివ ప్రసాద్ అధ్యక్షతన ఎమ్మెల్యే కురసాల కన్నబాబు విద్యార్థులకు రాగిజావ అందజేశారు. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్నాయని, పట్టుదలతో చదుకుని మంచిఫలితాలు సాధించాలన్నారు. ఆకతాయిలు వేధిస్తుంటే తనకు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పోలీసులు పంపించి రక్షణ కల్పిస్తామని విద్యార్థినులకు ఎమ్మెల్యే కన్నబాబు భరోసా ఇచ్చారు. ఎంఈఓ కె.బుల్లికృష్ణవేణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలలో..

నాగమల్లితోట జంక్షన్: స్థానిక రామారావు పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల చైర్మన్ నాగం సతీష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రాగి జావ అందజేశారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీనగర్ మున్సిపల్ పాఠశాలలో..

బోట్‌క్లబ్: స్థానిక గాంధీనగర్ మున్సిపల్ స్కూల్‌లో మంగళవారం 41వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి రాగి జావ పంపిణీ ప్రారంభించారు. డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గోడి వెంకట్, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కాకినాడ లీగల్: న్యాయవాదుల అక్రమ అరెస్టులు, తప్పుడు కేసు నమోదులను ఖండిస్తున్నామని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానక బార్ అసోసియేషన్ వద్ద న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ ఆధ్వర్యంలో వర్క్ టు రూల్

కాకినాడ సిటీ: సమస్యల సాధనకు ఏపీ జేఏసీ అమరావతి పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణ ప్రతులను మంగళవారం జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథరావు ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు జేసీ ఇలక్కియకు అందజేశారు. మంగళవారం నుంచి వర్క్ టు రూల్ ఆచరిస్తున్నట్టు ఆయన తెలిపారు.

అప్పారికి నివాళులు

కాకినాడ సిటీ: యుటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి 22వ వర్ధంతిని యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కేవీవీ నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం యుటీఎఫ్ భవనంలో నిర్వహించారు. ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

మహనీయుడు శోభనాద్రి : ఎంపీ గీత



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ గీత, చిత్రంలో ఎమ్మెల్యే ద్వారంపూడి తదితరులు

బోట్‌క్లబ్: స్థానిక పెదమార్కెట్ బంగారు చిన్నశోభనాద్రి సత్రం 99వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం సత్రం ఆవరణలో నిర్వహించారు. ఎంపీ వంగా గీత కార్యక్రమానికి హాజరై శోభనాద్రి చిత్రపటానికి నివాళులర్పించారు. పేదల కోసం ఆలయాలు, సత్రాలు నిర్మించిన శోభనాద్రి ప్రజలు గుండెల్లో ఎప్పటికీ నిలచి ఉంటారన్నారు. 1924లో ఈ సంస్థ స్థాపించి నిరుపేదలు కోసం తన ఆస్తిని సత్రానికి రాసి ఇచ్చిన ఆయన మహనీయుడన్నారు. ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దాత ఆశయానికి అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సంస్థ ప్రాంగణంలో కల్యాణ మండపం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరలు, భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ వాసిరెడ్డి రాంబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కొండా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్లు రోకళ్ల సత్యనారాయణ, నల్లబిల్లి సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకుడు సుంకర విద్యాసాగర్, దేవదాయశాఖ తనిఖీదారు వడ్డి ఫణికుమార్, ఈఓ అడబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడపై అవగాహన

కాకినాడ సిటీ: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న పోషణ్ పక్వాడ్‌లో భాగంగా మంగళవారం సాయంత్రం వివిధ రంగాల్లో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, న్యూట్రిషన్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్‌వాడీ సీడీపీవోలకు, సూపర్‌వైజర్లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. జిల్లా ఐసీడీఎస్ పీఓ కె.ప్రవీణ, నోడల్ అధికారి లక్ష్మి పాల్గొన్నారు.

కాకినాడ రూరల్: పెనుమర్తి అంగన్ వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడలో పీడీ ప్రవీణ పోషకాహారం ప్రయోజనాలను వివరించారు. నోడల్ అధికారి వై.లక్ష్మి, సీడీపీఓ వెంకటరమణ, పద్మశ్రీ పాల్గొన్నారు.

చిన్నారావుపై దాడి అమానుషం

కాకినాడ: ఏఎంవీఐ చిన్నారావుపై కొబ్బరి బొండాల వ్యాపారి దాడిని కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం

- రైతుపక్షపాతి సీఎం జగన్
- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కరప: సంక్షేమ పథకాలతో ఆదుకోవడమే కాకుండా, పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు అన్నారు. గొర్రిపూడిలో మంగళవారం వైఎస్సార్ ఎత్తిపోతల పథకం పరిధిలోని ఐదు గ్రామాల రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయంగా ప్రతి రైతుకు ఏడాదికి రూ.13,500 ఆర్థికసాయం, ఉచిత పంటల బీమా పథకం, రాయితీపై యంత్రపరికరాల పంపిణీలతోపాటు ఆర్‌బీకేలను ఏర్పాటు చేసి రైతులకు సాగు మెళకువలపై అవగాహన కల్పించి, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందజేస్తున్నారంటే సీఎం జగన్ రైతు పక్షపాతి అనిచెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. గొర్రిపూడిలోని ఎత్తిపోతల పథకం పనిచేయక సాగునీరు అందడం లేదని చీకాల సుబ్బారావు, చీకాల అప్పరాజు అడగడంతో పైపులైన్, పంపుసెట్లు, ఇతర మరమ్మతులకు కలెక్టర్ కృత్తికాశుక్లా ద్వారా రూ.40 లక్షలు మంజూరుచేయించినట్టు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎత్తిపోతల పథకాల సమాఖ్య అధ్యక్షుడు సోమన్నచౌదరి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 21, ఏజన్సీలో 25 ఉన్న ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వంపై ఆధార పడకుండా రైతులు భాగస్వామ్యంతో నిధిని ఏర్పాటు చేసుకుంటే అవి ఆగిపోకుండా నిర్వహించుకోవచ్చన్నారు. మరికొన్ని గ్రామాలకు పైప్‌లైన్ పొడిగించి, లైనింగ్ పనులు చేయించాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కన్నబాబును రైతుల తరపున చీకాల సుబ్బారావు, అప్పలరాజు సోదురులు ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, వైఎస్సార్ సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు చీకాల సుబ్బారావు, పెనుగుదురు పీఏసీఎస్ మాజీచైర్మన్ అప్పలరాజు, కె.వీరబాబు, జల్దాని ఏసుగంగాధర్, ఎత్తిపోతలపథకం డీఈఈ పి.సత్యనారాయణ, ఏఈఈ వి.నారాయణరావు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబు

మార్కెట్‌కు ఉగాది శోభ

బోట్‌క్లబ్: ఉగాదిని ఎంతో ఆనందంగా జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఉగాది పచ్చడికి కావాల్సిన వస్తువుల కొనుగోళ్లతో మంగళవారం మార్కెట్లు కిక్కిరిసిపోయాయి. నగరంలో ప్రధాన సెంటర్లలో చెరుకుగడలు, మామిడి, కొబ్బరి, వేపపువ్వు, తదితర వస్తువులు విక్రయించే దుకాణాలు వెలిసాయి. క్రయ, విక్రేతలతో రహదారులు కిక్కిరిసిన పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. గత ఏడాది వేపపువ్వు కట్ట రూ.10కి విక్రయించగా ఈ ఏడాది రూ.20కి విక్రయించారు. మిగిలిన వస్తువుల ధరల్లో కూడా స్వల్ప పెరుగుదల కనపడింది.

కరప: ఉగాది పర్వదినం సందర్భంగా కరప, గొర్రిపూడి, వేళంగి, నడకుదురు, తదితర గ్రామాల్లో ఉగాది పచ్చడికి అవసరమయ్యే సరకుల దుకాణాలు కిటకిటలాడాయి. కాకినాడ–రామచంద్రపురం, కాకినాడ–కోటిపల్లి ప్రధానర రహదారులలో కాయకూరల దుకాణాల వద్ద వేపపువ్వును విక్రయించారు. ఈ సందర్భంగా ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు.

సమస్యలపై సర్వే చేయండి : ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు

కాకినాడ క్రైం: ప్రజల స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించాలని మహిళా పోలీసులకు ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఆయన జిల్లా పోలీస్ అధికారులు, మహిళా పోలీస్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి, జిల్లా పోలీస్ కార్యాలయం, ఐటీ కోర్ సిబ్బంది సహాయంతో దిశ యాప్, లోన్ యాప్ తదితర నివేదికలు సమర్పించాలన్నారు.

ఆసియా లాయర్ల క్రికెట్ టోర్నీకి వెంకటేష్



నాగమల్లితోట జంక్షన్: శ్రీలంకలోని కొలంబియాలో ఈ నెల 31 నుంచి ఏప్రిల్ ఐదు వరకు జరిగే ఆసియా లాయర్ల క్రికెట్ టోర్నీకి కాకినాడకు చెందిన నక్కా వెంకటేష్ ఎంపికయ్యారు. సౌత్ ఇండియా లాయర్ల క్రికెట్ జట్టులో కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు వెంకటేష్‌కు చోటు దక్కడం చాలా ఆనందంగా ఉందని బార్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షుడు పి.సురేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. కాకినాడ బార్ అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం, న్యాయవాదులు వెంకటేష్‌ను అభినందించారు.